క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ లైన్ షిఫ్ట్ చేస్తున్నందున ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు గవర్నమెంట్ హాస్పిటల్, సతీష్ నగర్, డాక్టర్స్ కాలనీ, అన్సారీ కాలనీ, బస్‌స్టాండ్ ఎదురుగా, దారుషఫా కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ అందజేస్తున్న యాదగిరిగౌడ్

నల్లగొండ టౌన్: అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు సురకారపు యాదగిరిగౌడ్ మాట్లాడుతూ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు నిత్యం చల్లటి మంచినీరు అందించడంతోపాటు ప్రతి సోమవారం పుట్ట వెంకన్న, రేణుక సహకారంతో మజ్జిగ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సాదిక్ పాష, దుదుకు లక్ష్మీనారాయణ, కంచర్ల రఘురాం రెడ్డి, దోనాల లింగారెడ్డి, పాలకూరి నర్సింహ గౌడ్, ప్రసాద్, అశోక్, ఇటికాల సైదులు, నవీన్ రెడ్డి, సంజీవయాదవ్, మందడి రామ్‌రెడ్డి, యలిజాల శంకర్, మహేష్, బూతరాజు సైదులు, నాగేంద్రచారి, దేవేందర్, శివశంకర్, గోపాల్, మహమ్మద్ జాని పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

నకిరేకల్ : కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లఘించి గీత కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేసిన స్థానిక ఎక్సైజ్ సీఐ మద్దెల మల్లయ్యను బదిలీ చేయాలని కోరుతూ కలెక్టర్‌కు గీత కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ ఫిర్యాదు చేశారు. వచ్చే నెల 5న నకిరేకల్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఉన్నప్పటికీ కోడ్‌కు విరుద్ధంగా ఈ నెల 26న గీత కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేశాడని తెలిపారు. ఆయన వెంట భూపతి వెంకటనారాయణ, కొండ శ్రీను, యాదగిరి, రవి, వెంకన్న తదితరులు ఉన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శంకర్



నల్లగొండ టౌన్: ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఖమ్మంపాటి శంకర్ ఎన్నికయ్యారు. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో తనను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శంకర్ సోమవారం నల్లగొండలో తెలిపారు.

సమ్మర్ క్యాంప్ ప్రారంభం



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న హెచ్‌ఎం నవీన్‌రెడ్డి

నకిరేకల్ : మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌ను సోమవారం పాఠశాల హెచ్‌ఎం కె.నవీన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లిష్, చిత్రలేఖనం, పుస్తక గేయాలు, చేతి రాత నైపుణ్యం, అభినయ గేయాలు, నాటకీకరణ, జనరల్ నాలెడ్జ్‌పై శిక్షణ అందిస్తామన్నారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్రకంటి గోవర్దన్, వేదాంతం ఆదిత్య, భూపతి అనిత పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

శాలిగౌరారం: విద్యుదాఘాతానికి గురై గేదె మృతిచెందిన సంఘటన మండలంలోని ఎన్‌జి కొత్తపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. బాధిత రైతు సంకటి లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారి మాదిరిగానే ఉదయం మేత మేపేందుకు తనకున్న రెండు గేదెలను తోలుకునిపోగా.. గ్రామ సమీపంలోని పొలాల్లో మేతమేసే క్రమంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలను ఒక గేదె తాకడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు లింగయ్య తెలిపాడు. మృతి చెందిన గేదె విలువ రూ.60 వేలు ఉంటుందని పేర్కొన్నాడు.

భూ భారతి చట్టంపై నేడు అవగాహన సదస్సు

శాలిగౌరారం: భూ భారతి చట్టంపై మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఉదయం 9 గంటలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ యాదగిరి తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా కలెక్టర్ ఇలా త్రిపాఠి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, రైతులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

సబ్సిడీ లేక.. టార్పాలిన్లు కొనలేక !



పట్టాలను అద్దెకు తెచ్చుకుని ధాన్యం రాశులపై కప్పుకున్న రైతులు

- అద్దెకు తెచ్చుకుంటున్న రైతులు
- ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన
- ప్రభుత్వం అందించాలని వేడుకోలు

కనగల్ : యాసంగి సీజన్‌లో అకాల వర్షాలు కురిసి పంటలను దెబ్బతీస్తాయి. రైతులు కష్టపడి వరి కోతలు కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేసరికి వర్షాలకు ధాన్యం తడిసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్‌లను వ్యవసాయ శాఖ తరపున రైతులకు సబ్సిడీపై అందజేసేది. దీంతో ధాన్యాన్ని అరబెట్టుకోవడానికి ఎంతో సౌలభ్యంగా ఉండేది. ప్రస్తుతం వాటి సరఫరా నిలిచిపోవడంతో రూ.వేలు ఖర్చు చేసి రైతులు టార్పాలిన్లు అద్దెకు తీసుకుంటూ ఆర్థికంగా నష్టపోతున్నారు.

పంటలను కాపాడుకోవడానికి అవస్థలు..

కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం కాంటా వేసేవరకు కనీసం 20 రోజుల సమయం పడుతోంది. ధాన్యాన్ని ఆరబెట్టేందుకు, అకాల వర్షాల నుంచి పంటలను కాపాడుకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారు. టార్పాలిన్లు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఈదురు గాలులు, అకాల వర్షాలతో తడిసిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు టార్పాలిన్లు అద్దెకు తెచ్చుకుంటున్నారు. అద్దెకు తీసుకువచ్చిన టారాల్పిన్లకు రూ.2 వేల నుంచి రూ.10వేల వరకు చెల్లించాల్సి వస్తోందంటున్నారు. ప్రభుత్వం సబ్సిడీపై తమకు టార్పాలిన్లు అందజేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతులు జాగ్రత్తలు వహించాలి

వాతావరణ మార్పులతో ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తున్నాయి. రైతులు అప్రమత్తంగా ఉండాలి. పంటను కాపాడుకునేందుకు కల్లాలో కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలి. వచ్చే ఖరీఫ్ నాటికి ప్రభుత్వం టార్పాలిన్లు అందజేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది.

–అమరేందర్‌గౌడ్, ఏఓ కనగల్

అదనపు భారం పడుతోంది



"టార్పాలిన్లు అద్దెకు తెచ్చుకుని రూ.3వేల నుంచి రూ.4వేల వరకు అద్దె చెల్లించాల్సి వస్తోంది. దీంతో రైతులపై అదనపు భారం పడుతోంది. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై టార్పాలిన్లు ఇస్తే అదనపు ఆర్థిక భారం తప్పుతుంది.

–పులకరం అశోక్ రైతు పొనుగోడు

సబ్సిడీపై అందించాలి



"ప్రస్తుతం ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు టార్పాలిన్లు ఇవ్వడం లేదు. అద్దెకు తీసుకుంటే ఆర్థికంగా మాలాంటి రైతులం నష్టపోతున్నాం. రైతుల బాధను ప్రభుత్వం అర్థం చేసుకుని టార్పాలిన్లు సబ్సిడీపై అందించి ఆదుకోవాలి.

–బోయపల్లి జానయ్యగౌడ్, రైతు ఇస్లాంనగర్

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



నామినేషన్ వేస్తున్న మాజీ అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్

నకిరేకల్ : కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సోమవారం ముగిసింది. మొత్తం తొమ్మిది డైరెక్టర్ల స్థానాలకు గాను 21 మంది నామినేషన్లు దాఖలు చేశారు. సంఘంలోని రెండు వర్గాలవారు పోటాపోటీగా నామినేషన్ల దాఖలు చేశారు. నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘంలో మొత్తం 780 మంది ఓటర్లు ఉన్నారు. తొమ్మిది స్థానాల్లో ఎస్సీ రిజర్వ్‌డ్–1, మహిళ రిజర్వుడు–2, జనరల్ స్థానాలు– 6 ఉన్నాయి. ఈ నెల 25వ తేదీ నుంచి 28 వరకు మొత్తం 21 నామినేషన్లు వచ్చాయని ఎన్నికల అధికారి నాగేశ్వరరావు తెలిపారు. వీరిలో ఎస్సీ కేటగిరి నుంచి ఒక నామినేషన్ బొప్పని సైదులు వేయడంతో ఒక డైరెక్టర్ పదవి ఏకగ్రీవం కానుంది. మంగళవారం నామినేషన్ల పరిశీలన నిర్వహించి తుది జాబితా ప్రకటించనున్నారు. మే 5న బ్యాలెట్ పద్ధతిన ఎన్నిక, అదేరోజు ఎన్నికల ఫలితాలు ప్రకటించనున్నారు.



నామినేషన్ వేస్తున్న కొండ వెంకన్న గౌడ్

రెండు ప్యానెల్‌ల సభ్యులు పోటీ

నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక కోసం రెండు ప్యానెల్‌లు పోటీ పడుతున్నాయి. సోమవారం రెండు ప్యానెల్‌ల వారు పోటాపోటీగా నకిరేకల్‌లోని శివాలయం, కాటమయ్య ఆలయాల్లో పూజలు చేసిన అనంతరం ర్యాలీలు నిర్వహించి స్థానిక సంఘం భవనంలో నామినేషన్లు వేశారు. ఒక ప్యానెల్‌లో కొండ జానయ్యగౌడ్, భూపతి వెంకటనారాయణ, చౌగోని వెంకన్న, చనగాని రవి, కొండ శ్రీను, తలారి వెంకటేషం, నర్సింగ్ సుగుణమ్మ, కొండ అచ్చమ్మలు నామినేషన్‌లు వేశారు. మరొక ప్యానెల్‌లో చౌగోని నాగయ్య, కొండ వెంకన్న, చౌగోని వెంకన్న, మల్లె బోయిన దశరథ, కొండ శ్రీను, తలారి వీరమ్మ, బొప్పని సైదులు, తండు వెంకన్న, కొండ యాదమ్మలు నామినేషన్‌లు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో



నాంపల్లి : ధర్నా చేస్తున్న రైతులు



గట్టుప్పల్ : రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

గట్టుప్పల్ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు సోమవారం మండల పరిధిలోని తేరట్‌పల్లి గ్రామంలో రైతులతో కలిసి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప, కిసాన్ మోర్చా అధ్యక్ష, కార్యదర్శులు కుండె శ్రీశైలం, పగిళ్ల శ్రీను మాట్లాడుతూ ధాన్యం త్వరగా కొనుగోలు చేయకుండా రోజుల తరబడి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారని, పంటలను కాపాడుకుని అమ్మేందుకు కేంద్రానికి తెస్తే నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి నాగులగాని శ్రీను, ఏలే మారయ్య, భీమగాని జంగయ్య, శంకర్, వర్కాల నర్సింహ, కట్ట యాదగిరి, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి 15రోజులు అవుతున్నా ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ నాంపల్లి మార్కెట్ యార్డు ఎదుట రోడ్డుపై రైతులు సోమవారం ధర్నా చేపట్టారు. లారీలు లేక రోజులు గడుస్తున్నా ధాన్యం లోడింగ్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాచర్ వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు వెంకటయ్య, యాదయ్య, రాములు లావణ్య, కిరణ్, ఆంజనేయులు, రవి, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మేడే సందర్భంగా ర్యాలీలు నిర్వహించాలి

నల్లగొండ టౌన్: మేడే సందర్భంగా జిల్లావ్యాప్తంగా కార్మికులు వారి పని ప్రదేశాల్లో జెండా ఆవిష్కరణలు, ర్యాలీలు, సభలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. నల్లగొండలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, రుద్రాక్షి శ్రీకాంత్, కొత్త రాజు, దొండ నగేష్, కొత్త నాగయ్య, కొత్త రవి, వజ్జ పరమేష్, రామచంద్రు, మాధవ్, వెంకన్న పాల్గొన్నారు.

మర్రిగూడ : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నక్క నరసింహ, పగిళ్ల రామచంద్రం, సల్వోజు రామలింగాచారి, ఏరుకొండ రాఘవేంద్ర, లచ్చయ్య, అబ్రాబాద్, సునీత, మంజుల, వెంకటాద్రి, వెంకటయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడిలో మృతులకు నివాళి



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నల్లగొండ టౌన్: కశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులను ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని నిరసిస్తు సోమవారం నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మృతుల కుటుంబాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కాశయ్య, చొల్లేటి ప్రభాకర్, కాసోజు విశ్వనాథం, కంది సూర్యనారాయణ, కేసబోయిన శంకర్, నకిరెకంటి కాశయ్యగౌడ్, చిక్కుళ్ల రాములు, గాంధార వెంకటేశ్వర్లు, గంజి భిక్షమయ్య, పసుపులేటి సీతారాములు, గుండా కోటప్ప, నేలపట్ల రమేష్, కోన శంకర్‌గౌడ్, ఆదినారాయణలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

సంస్థాన్ నారాయణపురం: అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంస్థాన్ నారాయణపురానికి చెందిన నిమ్మనగోటి శ్రీనుకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సోమవారం రూ.2.5లక్షల విలువ గల ఎల్‌ఓసీ ప్రొసీడింగ్ కాపీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



తిప్పర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

తిప్పర్తి : నల్లగొండ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డిలకు ఘన స్వాగతం పలకడానికి తిప్పర్తి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ధర్నా



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చండూరు : నిరుపేదలను మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నిర్మలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ధనుంజయ్, వెంకటయ్య, స్వామి, శంకర్, నర్సింహ, మల్లయ్య, యాదయ్య, శ్రీహరి, రమేష్, అండాలు, మనోహర్, లింగమ్మ, ముత్తమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ప్రమాదం జరిగాకే పట్టించుకుంటారా !

మునుగోడు: గ్రామాల్లో వెలుగులు నింపేందుకు లక్షల రూపాయలు ఖర్చుచేసి ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు మరమ్మతులకు నోచుకోవడంతో నిరుపయోగంగా మారాయి. ఆ స్తంభాలు కూలి ఎక్కడ తాము ప్రమాదానికి గురవుతామోనని సమీపంలో నివాసం ఉండే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ప్రమాదకరంగా ఉన్న హైమాస్ట్ లైట్ల స్తంభాలను తొలగించి ప్రమాదం జరకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



లక్ష్మీదేవిగూడెంలో తుప్పపట్టి కూలేందుకు సిద్ధంగా ఉన్న హైమాస్ట్ లైటు

అంగన్‌వాడీ చిన్నారులకు ఆటబొమ్మల బహూకరణ

నకిరేకల్ : వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విజ్ఞానపరమైన ఆట బొమ్మలను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ గుండా నరేందర్, ఆయా క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు గుడిపాటి రవి, తెలుకుంట్ల రాజు, కందగట్ల శ్వేత, వజ్రపు సంతోష్, శ్రీకాకోళ్ల వెంకన్న, రేపాల పరిమళ, మనోజ్, బ్రహ్మదేవర వేణు, పబ్బతి స్వాతి, బాలాజీ, శైలజ తదితరులు పాల్గొన్నారు.



ఆట బొమ్మలు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

సౌడమ్మ దేవతకు దిష్టిపూజ



పూజలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు

కేతేపల్లి: మండల కేంద్రంలో రెండేళ్లకోసారి నిర్వహించే సౌడమ్మ జాతరకు యాదవ సంఘం నాయకులు సోమవారం దిష్టిపూజ నిర్వహించారు. గ్రామ శివారులో సౌడమ్మ ఆలయంలో వచ్చే నెల 12, 13 తేదీల్లో జాతర నిర్వహించనున్నారు. జాతరకు 15 రోజుల ముందు దిష్టిపూజ నిర్వహించడం ఆనవాయితీ. దిష్టిపూజ నిర్వహణకుగాను మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామం నుంచి తీసుకువచ్చిన దేవర పెట్టెను సోమవారం తెల్లవారుజామున భేరీ చప్పుళ్లు, మువ్వల సవ్వడులతో ఆలయం వద్దకు చేర్చారు. అనంతరం లింగమంతుల స్వామి, పోతురాజు, సౌడమ్మ, ఎలమంచమ్మ ఆలయాలకు దిష్టి పూజలు చేశారు. అక్కడే వంటావార్పు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు, జటంగి వెంకటనర్సయ్య యాదవ్, వీరబోయిన అబ్బయ్య, ఉప్పల సోమలింగంయాదవ్, జటంగి వెంకన్న, ఉప్పల సైదులు, దేవలింగం, కాసాని అంజయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కేంద్రంలో ధాన్యం ఎగుమతులు ప్రారంభం



ధాన్యం లోడింగ్ చేస్తున్న హమాలీలు

సాక్షి ఎఫెక్ట్..

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం లారీల్లోకి లోడింగ్ సోమవారం ప్రారంభమయింది. వెలిమినేడులోనీ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రానికి ఆరు రోజులుగా లారీలు రాకపోవడంతో కొనుగోలు చేసిన ధాన్యం ఎగుమతులు నిలిచిపోయాయి. ఈ విషయంపై సోమవారం సాక్షి దినపత్రికలో 'వెలిమినేడులో నిలిచిన ధాన్యం కొనుగోళ్లు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి సంబంధిత శాఖ అధికారులు స్పందించారు. సోమవారం కొనుగోలు కేంద్రానికి రెండు లారీలను పంపించి హమాలీలతో కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ చేశారు. తమ సమస్య పరిష్కారం కావడంతో సాక్షి దినపత్రికకు పలువురు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



కలెక్టరేట్ అదనపు బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్ ఇలా త్రిపాఠి



ఫొటో ప్రదర్శన తిలకిస్తున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన చెక్కు అందజేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

చెత్తకుప్పలో చేతిపంపు



నకిరేకల్ రోడ్డులో గల చేతిపంపు

తిప్పర్తి : మండల కేంద్రంలోని నకిరేకల్ రోడ్డులో చేతిపంపు చెత్త కుప్పలో కూరుకుపోయింది. సంబంధిత అధికారులు స్పందించి చేతిపంపునకు మరమ్మతులు చేసి వేసవిలో నీటి సమస్య తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

ఈదారిపై ప్రయాణించేదెలా !

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని భాస్కర్ టాకీస్ నుంచి కలెక్టరేట్ వెళ్లే ప్రధాన రహదారిపై భాస్కర్ టాకీస్‌లో సమీపంలో డ్రెయినేజీపై వేసిన స్లాబ్ రోడ్డు చివరలో అసంపూర్తిగా వదిలేయడంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. స్లాబ్ అసంపూర్తిగా వదివేయడంతో ప్రధాన రోడ్డు నుంచి కాలనీలోకి రాకపోకలు నిలిచిపోయాయి. ద్విచక్ర వాహనదారులు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. ఐదారు నెలలు దాటినా మున్సిపల్ అధికారులు దృష్టి సారించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



భాస్కర్ టాకీస్ రోడ్‌లో ప్రధాన రహదారిపై అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీ స్లాబ్

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి



మాట్లాడుతున్న పజ్జూరి వెంకట్‌రెడ్డి

కేతేపల్లి: పేదల సంక్షేమం కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజలకు వివరించి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని బీజేపీ మండల సంరచన ప్రభారి పజ్జూరి వెంకట్‌రెడ్డి కోరారు. బీజేపీ సంస్థాగత నిర్మాణంపై సోమవారం కేతేపల్లిలో పార్టీ మండల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచేలా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కూరెళ్ల వెంకటేశ్వర్లు, ఎ.అనిత, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, సమ్మెట విజయలక్ష్మి, జటంగి సైదులు, పద్మ, బొజ్జ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.